క్లుప్తంగా...

నేడు బహేతీ భవన్‌లో ప్రత్యేక పూజలు

అఫ్జల్‌గంజ్: వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం 5 గంటలకు బహేతీ భవన్‌లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. సిద్దంబర్ బజార్‌లోని సమితి కార్యాలయంలో సాయంత్రం 5 గంటలకు గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి


మహ్మద్ గౌస్

సంతోష్‌నగర్: వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సంతోష్‌నగర్ డివిజన్ ఏసీపీ మహ్మద్ గౌస్ సూచించారు. రానున్న ఉత్సవాల నేపథ్యంలో ఆదివారం తన కార్యాలయంలో మాట్లాడుతూ.. సంతోష్‌నగర్, ఐఎస్‌సదన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో 173 వినాయక మండపాలను ఏర్పాటు చేయనున్నారన్నారు. ఇంకా మండపాల సంఖ్య పెరిగే అవకాశముందన్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఇప్పటికే సంతోష్‌నగర్, ఐఎస్‌సదన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించామని.. ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు సైతం తెలియజేశామన్నారు. వినాయక మండపాల వద్ద ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర అధికారుల నంబర్లు అందుబాటులో ఉంటాయని.. ఎవైనా సమస్యలుంటే నంబర్లలో సంప్రదించాలన్నారు.

మట్టి గణపతుల పంపిణీ


మట్టి గణపతులను పంపిణీ చేసిన కార్పొరేటర్

అబిడ్స్: మట్టిగణపతులను గోషామహల్‌లో పెద్ద ఎత్తున ఉచితంగా పంపిణీ చేశారు. గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ మట్టిగణపతులను పూజించాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన అలీ మస్కతి



చార్మినార్: మస్కతి డైరీ ప్రొడక్ట్స్ మేనేజింగ్ పార్ట్నర్ అలీ మస్కతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటి వరకు టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌చార్జిగా పని చేసిన ఆయన తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి మహ్మద్ అలీ షబ్బీర్ తదితరుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాజ్ కృష్ణ హోటల్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశం సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రత్యేక పూజలు


రిసాల బజార్‌లో విశ్వకర్మ పూజల్లో సాయిబాబాచారి, శ్రీకాంత్‌చారి తదితరులు

గోల్కొండ: విశ్వకర్మ భగవాన్‌కు ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి సేవా సమితి విశ్వకర్మ గోల్కొండ కోట ఆధ్వర్యంలో గోల్కొండ రిసాల బజార్‌లో ఈ పూజలు జరిగాయి. ఈ పూజల్లో సమితి అధ్యక్షుడు శ్రీకాంత్‌చారి, సలహాదారులు సాయిబాబాచారి, గోల్కొండ మహంకాళి ఆలయ పూజారి సురేష్‌చారి, కన్నాచారి, ప్రశాంత్‌చారి తదితరులు పాల్గొన్నారు.

రేగర్ మోచీ సమాజ్ అభ్యున్నతికి కృషి


ఊరేగింపులో మిత్రకృష్ణ తదితరులు

జియాగూడ: రేగర్ మోచీ సమాజ్ అభ్యున్నతికి కృషి చేస్తానని కార్వాన్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ అన్నారు. ఆదివారం బాబారామ్‌దేవ్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని జియాగూడ దుర్గానగర్ నుంచి రేగర్ మోచీ సమాజ్ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు చేపట్టారు. జియాగూడ పురానాపూల్ మీదుగా బహదూర్‌పురా, శివరామ్‌పల్లిలోని రామ్‌దేవ్ మందిరానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో సమాజ్ అధ్యక్షుడు బాబులాల్, ఉపాధ్యక్షుడు అమిత్‌కుమార్ జటోలియా, మహేష్కర్ కాంతిలాల్, సోహన్‌లాల్, మనోహర్, ప్రేమ్‌చంద్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం


జీఎన్‌ఐటీఎస్‌లో.. కావ్యారెడ్డి తదితరులు


గుడిమల్కాపూర్‌లో.. అమర్‌సింగ్ తదితరులు

గోల్కొండ: హైదరాబాద్‌లో నిజాం హయాంలో రజాకార్లు చేసిన ఊచకోత భారత దేశ చరిత్రలోనే అత్యంత ఘోరమైన ఘటనలు అని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి అన్నారు. ఆదివారం షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన హైదరాబాద్ లిబరేషన్ డే కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్దార్‌వల్లభాయ్ పటేల్ చొరవతో హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయిందని విలీనం రోజు భారతదేశంలోనే ఎంతో ముఖ్యమైనదని ఆమె అన్నారు. లేబర్ బోర్డు మెంబర్ కరుణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేష్ రెడ్డి, అధ్యాపక బృందం తదితరులున్నారు.

గుడిమల్కాపూర్‌లో..

గోల్కొండ: విమోచన దినోత్సవాన్ని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గుడిమల్కాపూర్‌లో బీజేపీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్, బీజేపీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గాంధీభవన్‌లో..

అబిడ్స్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీభవన్‌లో జరిగిన వేడుకల్లో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ కార్యదర్శి నిర్మల్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కట్టెలమండిలో..

విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అబిడ్స్ కట్టెలమండిలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర బీజేపీ కార్యాలయ ఇన్‌చార్జి గోపాల్‌జీ పాల్గొన్నారు.

గౌలిపురాలో..

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు శ్యాంమ్ కుమార్ జాతీయ జెండావిష్కరణ చేశారు. పృథ్వీరాజ్, వినయ్ భూషణ్, విశాల్ ప్రసాద్, భానుమూర్తి, ముఖేశ్ యాదవ్, చేతన్ కుమార్ సూరి, ఎం.కుమార్, నర్సింగ్ జైస్వాల్, రంజిత్ కుమార్, గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

లాల్‌దర్వాజాలో..

చాంద్రాయణగుట్ట: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా లాల్‌దర్వాజాలో అభిషేక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.


వేడుకల్లో టీపీసీసీ కార్యదర్శి నిర్మల్‌కుమార్ యాదవ్ తదితరులు


వేడుకల్లో రాష్ట్ర బీజేపీ కార్యాలయ కో ఆర్డినేటర్ గోపాల్‌జీ తదితరులు


గౌలిపురాలో..శ్యాంమ్ కుమార్ తదితరులు


లాల్‌దర్వాజాలో..

భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి మహా యజ్ఞం


గుఫానగర్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తున్న మేనేజింగ్ ట్రస్టీ మాదవిలత కొంపెల్ల

అబిడ్స్: భారతదేశ సర్వతోముఖాభివృద్ధికోసమే మహా యజ్ఞాన్ని నిర్వహిస్తామని లతామా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మాదవిలత పేర్కొన్నారు. ఆదివారం గోషామహల్ నియోజకవర్గంలోని ఇందిరానగర్, గుఫానగర్ ప్రాంతాల్లో 45 రోజుల పాటు నిర్వహించే మహాయజ్ఞం కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. సనాతన ధర్మ సాంప్రదాయాలకు అనుగుణంగా 45 రోజుల పాటు ప్రాచీన సీతారాంబాగ్ ఆలయంలో అక్టోబర్ 17వ తేదీ నుంచి 45 రోజుల పాటు ఈ మహా యజ్ఞం చేపడుతామన్నారు. ఈ యజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

'విజయభేరి'కి తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు


సభకు బయలుదేరిన కాంగ్రెస్ పాతబస్తీ నాయకులు



అబిడ్స్‌లో మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో..

గౌలిపురా: కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న విజయభేరి సభకు పాతబస్తీ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం ఇన్‌చార్జి కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు లాల్‌దర్వాజా మోడ్ వద్ద నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరారు. వెంకటేశ్, రాజేశ్‌కుమార్, జి.శ్రీనివాస్, కె.సురేశ్ బాబు, మామిడి కృష్ణ కుమార్, మహమ్మద్ మూసా ఖాసిం, సయ్యద్ ముజాహీద్ షా, భా ను, మహ్మద్ వదూద్, అస్గర్ అలీ బేగ్ పాల్గొన్నారు.

అబిడ్స్‌లో.. అబిడ్స్: కాంగ్రెస్ విజయభేరి ప్రదర్శనను రాష్ట్ర ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అబిడ్స్ నుంచి నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోషామహల్‌తో పాటు రాష్ట్ర నలుమూలలా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ప్రదర్శన చేపట్టిన అనంతరం భారీ ర్యాలీగా తుక్కుగూడ విజయభేరి సభకు మెట్టు సాయికుమార్‌తో పెద్ద ఎత్తున నాయకులు తరలివెళ్లారు.

స్వరభారతి వెబ్‌సైట్ ఆవిష్కరణ


వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తున్న మాల్యాద్రి, నాగబాల సురేష్

నాంపల్లి: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో స్వర భారతి సంస్థ ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే ఆలోచనతో స్వర భారతి ఫౌండేషన్ సంగీత సంస్కృతి ఆన్‌లైన్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ పరీక్షల వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఆదివారం ఈ కార్యక్రమాన్ని రిటైర్డ్ జడ్జి నేరెళ్ళ మాల్యాద్రి, టీవీ ఫెడరేషన్ అధ్యక్షులు నాగ బాల సురేష్, సంగీత విద్వాన్ విష్ణు బట్ల, స్వర భారతి అధ్యక్షులు గడెపల్లి శ్రీనివాస్ హాజరై వెబ్‌సైట్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రపంచంలోని ఏ విద్యార్థి అయినా పరీక్ష రాసి సర్టిఫికెట్ పొందవచ్చునని నిర్వాహకులు తెలిపారు. సభా ప్రారంభంలో కేశవ్‌దాస్ షాహనయి, రాధా కుమారిల కర్ణాటక సంగీతం, హరిణి రావు, గీతసుర్ దత్త హిందుస్తానీ సంగీతం, వాయిద్య సహకారం వీర స్వామి (మృదంగం), ఉదయ్ బాబు (తబలా), గడెపల్లి స్వాతి కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమాన్ని స్వర భాతి డైరెక్టర్ గడేపల్లి సంధ్య సమన్వయం చేశారు.

అవరోధాలను అధిగమించి ఎదిగిన వ్యక్తి అక్కినేని

గన్‌ఫౌండ్రీ: తన జీవిత కాలంలో అనేక అవరోధాలను అధిగమించి ఎదిగిన మహోన్నత వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు అని పలువురు నాయకులు కొనియాడారు. ఆదివారం రవీంద్రభారతిలో అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో దివంగత నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినీనటుడు మురళీమోహన్ మాట్లాడుతూ పెద్దగా చదువుకోకపోయినా..తనను మించిన రూపవంతులు ఉన్నా కేవలం ఆత్మస్థైర్యం, పట్టుదల, దీక్షతో అవరోధాలను అధిగమించి ఎదిగిన గొప్ప నటుడు అక్కినేని అని అన్నారు. సినీ హీరోలు సుమంత్, సుశాంత్‌లు మాట్లాడుతూ అక్కినేని పేరిట ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పురస్కారాలను అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తమిళనాడు మాజీ గవర్నర్ రామ్మోహన్‌రావుకు అక్కినేని జీవిత సాఫల్య పురస్కారం, సినీ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ, రేలంగి నర్సింహారావు, సినీ నటి రోజారమణిలతో పాటు పలు కళారంగ సంస్థ ప్రతినిధులకు అక్కినేని విశిష్ట పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అక్కినేని కుమార్తె నాగ సుశీల, ప్రముఖ వైద్య నిపుణులు గురువారెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్, వెన్న మురళి, కార్యదర్శి కె.రవి తదితరులు పాల్గొన్నారు.

పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి

సుల్తాన్‌బజార్: వినాయక చవితి, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని పీపుల్స్ పీస్ కమ్యూనిటీ హైదరాబాద్ పిలుపునిచ్చింది. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమ్యూనిటీ ప్రతినిధులు ఎంఏ సిద్ధిఖీ, నాయిముల్లా శరీఫ్, ముక్తర్ హుస్సేన్ తదితరులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9 ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు కలిసి మెలసి ఉంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులను అప్రమత్తం చేసి ఈ పండుగలను ప్రశాంతంగా జరుపుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. మహ్మద్ అలీ, సయ్యద్ హర్షద్ అస్సాని, రాజ్‌కుమార్, ఎస్‌ఏ.రబ్బానీ, మహ్మద్ పాల్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించండి



గౌలిపురా: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజలు నిర్వహించాలని గౌలిపురా మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర సూచించారు. ఆదివారం గౌలిపురా మార్కెట్‌లో జీహెచ్ఎంసీ అందజేసిన మట్టి వినాయక విగ్రహాలను స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలకు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు సుమన్‌కుమార్‌ముదిరాజ్, రఘుకాంత్, మధుసూదన్ గిరి, అశోక్, హెచ్.అశోక్, రవి పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండగా బోర్డు యాజమాన్యం



అబిడ్స్: మెట్రో వాటర్ బోర్డు ఎండీ దానకిశోర్‌ను ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మీనారాయణ, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట బి.నర్సింగ్‌రావు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, అశోక్, మురళీ కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ సమైఖ్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండీ దానకిశోర్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు అండగా బోర్డు యాజమాన్యం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగుల పాత్ర ఎంతో భేష్‌గా ఉందన్నారు.

సందడిగా జాతీయ సమైక్యతా దినోత్సవం


టోలిచౌకిలో మజ్లిస్ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్


గుడిమల్కాపూర్‌లో..


జియాగూడ బీఆర్‌ఎస్ ఆఫీస్‌లో..


చార్మినార్ కట్టడం వద్ద..

గోల్కొండ: జాతీయ సమైక్యతా దినోత్సవం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం గుడిమల్కాపూర్‌లో ఘనంగా జరిగింది. బీఆర్‌ఎస్ కార్వాన్ నియోజకవర్గం అభ్యర్థి మిత్ర కృష్ణ, మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్, టి.అరుణ్‌కు మార్, శివరాత్రి రాములు, పద్మ లహరి, జ్యోతి ఉన్నారు.

సింగరేణి భవన్‌లో..

నాంపల్లి: రెడ్‌హిల్స్‌లోని సింగరేణి భవన్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జనరల్ మేనేజరు కో ఆర్డినేషన్ ఎం.సురేష్ సభకు అధ్యక్షత వహించి ప్రసంగించారు. సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్డ్ మూమెంట్ డాక్టర్ జె.ఆల్విన్, అడ్మినిస్ట్రేషన్ మేనేజరు భాస్కర్, డీజీఎంలు ప్రదీప్ కుమార్, విజయేందర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహమ్మద్ సలావుద్దీన్ లోది ఆధ్వర్యంలో..

చార్మినార్: జాతీయ సమైక్యత దినోత్సవాలను పురస్కరించుకొని చార్మినార్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి మహమ్మద్ సలావుద్దీన్ లోధి ఆధ్వర్యంలో చార్మినార్ కట్టడం వద్ద పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రవీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న ఆల్విన్, సురేష్


లంగర్‌హౌస్‌లో మాజీ కార్పొరేటర్ రవియాదవ్

జియాగూడలో..

జియాగూడ: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని దినోత్సవాన్ని పురస్కరించుకుని జియాగూడలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో కార్వాన్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ జెండా ఎగరవేశారు. సబ్జిమండిలో స్వాతంత్ర్య సమర యోధుడు చింతా చితారి, బీఆర్‌ఎస్ నాయకుడు జెండా ఎగరవేశారు. కేఎస్.నగర్‌లో బీజేపీ నాయకులు దర్పల్లి నర్సిములు, డేయిరీసెల్ కన్వీనర్ శివకుమార్ యాదవ్, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ జెండా ఎగరవేశారు.

మజ్లిస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గోల్కొండ: నేడు దేశంలో మజ్లిస్ పార్టీకి ఆదరణ లభిస్తుందని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. ఆదివారం మజ్లిస్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ తిరంగా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. టోలిచౌకి సాలర్ బ్రిడ్జి వద్ద నుంచి జరిగిన ఈ ర్యాలీని ఆయన ప్రారంభించి బైక్‌పై మాసబ్ ట్యాంక్ వరకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మజ్లిస్ సెక్యూలర్ విధానాలకు కట్టుబడి ఉన్న పార్టీ అని అన్నారు. దేశంలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలతో పాటు అల్పసంఖ్యాక వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకిస్తున్న ఏకైక పార్టీ మజ్లిస్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మోహ్మద్ నసీరుద్దీన్, మజ్లిస్ నాయకులు ఆలీముద్దీన్, బద్దరుద్దీన్, హారూన్‌ఫరాన్, మిర్జా ఏక్బాల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో..

లంగర్‌హౌస్: తిరంగ యాత్ర ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ ఆధ్వర్యంలో వీధివీధినా వైభవంగా నిర్వహించారు. లంగర్‌హౌస్‌లో మాజీ కార్పొరేటర్ రవియాదవ్, శివశంకర్, రేణుక, సునంద, శారద పాల్గొన్నారు.